**ENC-4-TA**

# నేటి క్రైస్తవులకు దేవుడిచ్చు ప్రోత్సాహము - కార్యక్రమం 4.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మీరు పడుతున్న కష్టాలను బట్టి దేవుని ప్రోత్సాహం మీకిప్పుడు అవసరమనుకుంటున్నారా? ఈ లోకపు భారాన్నంతటిని తమ భుజములపై మోస్తున్నట్లు భావిస్తూ కొందరు ప్రస్తుత కాలంలో ఈ లోకంలో జీవిస్తున్నారు. అనేక సమస్యల మధ్య చిక్కుకుని దుఃఖంలో, అయోమయంలో పడినట్లున్నారు. వారికి ఎప్పుడూ చింతయే. కొన్నిసార్లు జీవితం వారిని కృంగదీస్తున్నది. తత్ఫలితంగా, తమ భావాలను నియంత్రించుకోలేక ఎప్పుడో గానీ సంతోషాన్ని అనుభవించలేకున్నారు. మీరిప్పుడు ఇలాంటి పరిస్థితిలోనే ఉన్నారా? మరి కొందరికి అనేక సందేహాలు. దేవుడు నీవు చేసిన పాపాల్ని క్షమించడానికి నీకు కచ్చితంగా ఎలా తెలుస్తుంది? లేదా మీరు ప్రతిక్షణం క్రైస్తవ సంతోషాన్ని సమాధానాన్ని అనుభవిస్తూ, విజయంలో జీవించడమెలాగని ఆలోచిస్తూ ఉన్నారేమో.

నేటి జాన్ యాంకర్ బర్గ్ కార్యక్రమం లో, నిరాశా నిస్పృహలను గురించి మన ఏం చెయ్యాలి? ప్రజల పరిస్థితులెలాగున్నా దేవుని సమాధానాన్ని సంతోషాన్ని ఎలా పొందాలి? అనే ప్రశ్నలకు మేము ఈ రోజు సమాధానాల నివ్వబోతున్నాము .

మాతోటి కలుసుకోండి

++++

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** స్వాగతం. తన కుమారుని విశ్వసించు వారికి దేవుడొక అద్భుత బహుమతి ఇవ్వజూపు తున్నాడు ఏమిటిది? అది దేవుని సమాధానం క్రీస్తు వలన మీ హృదయాలకు కావాలి ఉండు నని వాక్యం చెపుతున్నది.( ఫిలిప్పీ 4 : 7)

నేరుగా చెబితే, క్రైస్తవులు తమ జీవిత సమస్యల నెదిరించి ధైర్యంగా ఈ లోకంలో జీవించడానికి దేవుడు కొన్ని నిబంధనలను, కొన్ని సూత్రాలను మనకు ఇచ్చాడు. దురదృష్టవశాత్తు, దేవుడివ్వజూపుతున్న ఈ సమాధానాన్ని కొందరు క్రైస్తవులు అందుకోలేక పోతున్నారు. నేటి ప్రోగ్రాంలో ఇలా ఎందుకు జరుగుతున్నది? మీ జీవితంలో ఎన్ని సమస్యలున్నా సమాధానాన్నెలా అందుకోగలం? అనే అంశాలను చర్చించబోతున్నాము.

ఐతే మీరిప్పుడు చెపుతున్నారు,"జాన్ , నేనెన్ని కష్టాలలో ఉన్నానో మీకు తెలియదు నాకు రాత్రిళ్లు నిద్రపట్టదు. నాకుటుంబం, ఉద్యోగం, ఆర్థిక పరిస్థితులను బట్టి నిద్రరాదు. నా మనస్సుకు నెమ్మది కలుగడం లేదు. రేపు ఏం కీడు రానున్నదో అని ఎప్పుడూ ఆలోచిస్తూ దిగులు పడుతుంటాను.

మంచిది, దాన్ని గురించి మట్లాడాదాం. మీ క్రైస్తవ జీవితం లోని సంతోష సమాధానాల్ని దొంగలి స్తున్నాయని , మీరు చెపుతున్న కొన్ని సంగతులను ఇక్కడ పట్టికగా ఇవ్వబోతున్నాను. ఇది మీకు అన్వ్యిస్తాయేమో చూడండి మొదటిది, నదులు వరదలలో పొంగి ప్రవహజాలం ఇండ్ల లోపలికి వచ్చి, ఇండ్లలో ఉన్న మనుషులు, జంతువులు సమస్తం మునిగి చనిపోవడం, ఆకాశంలోంచి పిడుగులు పడి ఇండ్లను నాశనం చేయడం భయం కర భూకంపాల వలన ఊరిలోని ఇండ్లన్నీ కూలిపోయే ఘోరం ఇలాంటి సహజ విపత్తులు ఏర్పడి నప్పుడు, మీ హృదయాలు భాధతో , భయాందోళనలతో కృంగి పోయి, మీరు విపరీతంగా భాధపడతారనే సంగతిని అంగికరిస్తారు కదా? మునుపే ఏర్పడిన సహజ విపత్తును గురించి ఆలోచిస్తూ దిగులు పడుతున్నారేమో లేక మీ స్నేహితునికి కలిగిన విపత్తు వలన అతని భవిషత్తు ఎమౌవుతుందో నని ఆలోచిస్తూ దిగులు పడుతున్నారేమో తత్ఫలితంగా మీకు నెమ్మది లేదు.

లేదా, మీ ఉద్యోగం ఉడి పోయేలగున్నాడని, ఇప్పుడిక కుటుంబాన్ని ఎలా పోషించాలని దిగులు పడుతూ కుర్చున్నారేమో. నిజమే, మీలో కొందరికి ఇప్పటికే ఉద్యోగాలు ఊడిపోయాయి. ఇప్పుడిక ఏం చెయ్యాలో ఏమితోచడం లేదు. మీ ఉద్యోగం ఉడి పొతే మనస్సులో శాంతి ఉంటుంది?

మీలో కొత్తగా వివాహమైన కొందరు, లేదా రిటైరైన వారు తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు. మీ నెలసరి ఆదాయం కొంచెం తగ్గినా, లేక మీ ఖర్చులు కొంచెంపెరిగినా అధిక సమస్యలలో పడతారు. అలా జరిగే అవకాశమున్నదని ఆలోచిస్తూ ఇప్పుడు ఎలాంటి సంతోషం లేకుండా అందోళనలో జీవిస్తున్నారు.

మరికొందరి వివాహ జీవితంలో సంతోషం లేదు. పాలు మార్లు ప్రయత్నించారు. జీవిత భాగస్వామితో పోత్తుకుదరడం లేదు. జీవితంలో నిండుగా అశాంతి.

ఐతే, మనందరి మనసులలో అందోళనను భయాన్ని కలిగించే విషయం, మన ఆరోగ్యం రోజు రోజుకు క్షిణించి పోయి, త్వరలో మరణం కలుగుతుందేమో ననే భయం. ఆరోగ్యం క్షిణిస్తున్నప్పుడు, ఇష్టం లేకున్నా శేష జీవితాన్ని క్రమ బాధికరించుకోవాల్సి వస్తుంది. అలా చెయ్యడం ఇష్టముండదు. మనం ఆశించిన విధంగా కాక వేరొక విధంగా జీవించాల్సిన పరిస్థితి వస్తుంది.

తర్వాత చివరగా, నొప్పి, వ్యాధులు, మరణం గురించి ఆలోచిస్తూ దిగులు పడుతుంటాం. Christopher Reeve కధనూ లేక పక్షవాతం తో wheelchairలోనే పూర్తి జీవితం గడుపుతున్న Eareckson Tada ను గురించి వింటుంటాం. అలా జరిగితే నాకు పిచ్చి పడుతుందని చెపుతాం.

కొద్ది వారాల క్రితం ఇలాంటి తీవ్ర సమస్యల్లో పడిన ఒకర్ని నేను కలుసుకున్నాను. Grand Rapids కు పొలిమేరలలో ఉన్న Rockfordకు నేనొక సమాధి కార్యక్రమమానికి వెళ్లాను. అది చాలా చక్కని నగరం అక్కడి బాప్టిస్ట్ చర్చిలో నా కజిన్ Jim Ankerberg పాస్టర్

ఒకటిన్నర ఏడాది క్రితం, తన కుమారుడు తల నొప్పి తో

భాధపడుతున్నాడని Jim చెప్పాడు. Joel ను పరిక్షిస్తే మెదడు లో గడ్డ ఉన్నదని తెలిసింది. డాక్టర్లు మెదడు సర్జరీ చేసి, గడ్డను తొలగించి Joelకు రేడియేషన్ వైద్యం చేశారు. అతని జుత్తు ఊడిపోయింది. గడ్డను పూర్తిగా తొలగించామని డాక్టర్లు తలంచారు ఈ ఏడాదికి అతడికి పదమూడేళ్ళ కుస్తీలో చాంఫియన్, పతొమ్మిది పోటిల్లో గెలచాడు. బాస్కెట్ బాల్, టీం, ఫుట్ బాల్, సాకర్ అన్నిటి ములలో అడుతుంటాడు. ఐతే గత ఫిబ్రవరిలో కేవలం కొద్ది నెలల క్రితం, ఉదయం లేచి తన ఎడమ వైపున పక్షవాతం వచ్చిందని గ్రహించి ఆస్పత్రిలో పరిక్షలు చేయిస్తే రెండవ గడ్డ పెరుగుతున్నదని డాక్టర్లు చెప్పారు. మళ్లీ డాక్టర్లు ఆపరేషన్ చేసి ఆరెండవ గడ్డను తొలగించారు. ఐతే, వేరొక రకం కేన్సర్ వలన ఈ రెండవ గడ్డ వచ్చిందని డాక్టర్లు

చెప్పడం నిజంగా ఆశ్చర్యకరం. ఈ రెండవ రకం కేన్సర్ గడ్డ

విపరీత పరిమాణంలో పెరుగుతుందన్నారు.

నేను ఆసమయంలో మెదడు ఒకే కాలంలో రెండు రకాల కేన్సర్లు ఉండటం సాధ్యమా అని ఆలోచించడం గుర్తున్నది. దేశం నలుమూలలా ఉన్న నాకు తెలిసిన డాక్టర్లుఅందరికీ ఫోన్లు చేసి " నిజంగా ఇలా జరుగుతుందా ? అని వారిని అడిగాను. ఆతర్వాత నా చివరి డాక్టర్ స్నేహితుడొకయన , నమ్మక మైన క్రైస్తవ డాక్టర్, నాకు, జిమ్ కు అతడి భార్యకు , ఈ రకమైన కేన్సర్కు మందులేదని భయంకర మైన వార్తను ఫోన్లో తెలిపాడు అతదన్నది నిజమే.

కేవలం నాలుగు నెలల తర్వాత జోయెల్ చనిపోయి పర లోకం వెళ్ళాడు. Mother’s Day రోజున తన తల్లి చేతుల్లో పోయాడు. తన అక్క కాలేజి graduation దినాన నే జోయాల్ మరణించాడు. graduation సభకు వెళ్ళకుండా ఆమె పరుగున తన సోదరుడి వద్దకు వచ్చింది. joel ఒక ఆదివారం మరణించాడు, అతడి తండ్రి మరొక శిశువున ఆరోజు చర్చిలో ప్రతిష్ట చేశాడు jim ఉదయారధన ముగించిన తరవాత joel మరణించాడు.

చూడండి ప్రియులారా ! మన సొంత బిడ్డ చనిపోతూంటే

చూడటం చాలా కష్టం. మీకు ఒక ప్రశ్న నా కజిన్ జిమ్, అతడి భార్య Marlene, జిమ్ యొక్క కవల సోదరుడు, లేక సోదరిలా స్థానంలో మీరుంటే , ఈ విషాదం జరుగుతున్న చీకటి రోజులలో దేవుని సమాధానాన్ని అనుభవించామని చెప్పగలరా? సమాధి కార్యక్రమంలో పలువురు కన్నీరు కార్చారు. ఐతే, joel తల్లిదండ్రులు అతడి మరణం వలన తమకు ఎంతో భాధ దుఃఖం కలిగిన పట్టికి ఆ సమయంలో దేవుని సమాధానాన్ని అనుభావిమ్చామన్నారు .

మీరు ఈ రోజు ఎటువంటి సమస్యల మధ్య ఉన్నారు? ఈ క్లిష్ట పరిస్థితుల్లో దేవుని సమాధానం లభిస్తున్నదని చెప్పగలరా? మీరు లేదు మీరేం చెపుతున్నారో నాకు అర్ధం కావడం లేదని " జవాబిచ్చినట్లుయితే, ఆ సమాధానాన్ని పొందేదుకు దేవుడే మని చెప్పాడో వివరిస్తాను

వ్యతిరేక పరిస్థితుల్ని చూసి భయపడని మనో నిబ్బరాన్ని దేవుడు నీకిస్తాడని, విశ్రాంతిగా, నెమ్మదిగా పడుకుని నీవు రాత్రి వెళ్ళ హాయిగా నిద్రపోగాలవని బైబిల్ వచనం మనకు భోదిస్తున్నది.

కనుక రెండు కోణాలలో, దేవుని సమాధానం చాలా ముఖ్యమైనది. జీవితంలో వచ్చే క్లిష్ట పరిస్థితుల నేదుర్కొనడానికి, మానవులంగా దేవుదిచ్చే ఈ అద్భుతమైన సమాధానం మనకు ఎంత గానో అవసరమౌ తుంది. రెండవదిగా, ఈ లోకం లో మనం క్రీస్తుకు సాక్షులుగా జీవించలంటే దీనిని మనం తప్పక అందుకోవాలి లోకం గమనిస్తున్నది. క్లిష్ట పరిస్థితుల్లో వారికి లేనిది మన వద్ద ఏదైనా ఉన్నాదా అని చూస్తున్నారు. ఈ ప్రశ్నలకు జవాబుల నెక్కడ కనుగొన గలం ?

ఫిలిప్పు్య లకు వ్రాసిన పత్రిక 4 : 6-7 చెప్పు తున్నది. దేనిని గూర్చియు చింత పడకుడి. ప్రతివిషయంలోను ప్రార్ధన విజ్ఞాపనమూల చేత మీ విన్నపములను దేవునికి తెలియ జేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము యేసు క్రీస్తు వలన మీ హృదయములకు కావాలి యుండును. ఈ రెండు వచనాల్ని ఒకొక్క మెట్టుగా గమనిద్దాం.

విరామం

వాక్యం చెపుతున్నది. దేన్నీ గూర్చి చిమ్తపదకుడి. గాని ప్రతివిషయం లోను ప్రార్ధన విజ్ఞాపనల చేత కృతజ్ఞతా పూర్వకంగా మీ విన్నపాల్ని దేవునికి తెలుపుడి. సమస్త జ్ఞానానికి మించిన దేవుని సమాధానం , యేసు క్రీస్తు వలన మీ హృదయాలకు తలంపులకు కావాలి యుండును. ఈ రెండు వచనాల్ని ఒకొక్క మెట్టుగా గమనిద్దాం .

దేన్నీ గూర్చి చింతించ కుడిని వాక్యమన్నది. మరో అనువాదం దేన్నీ గురించి అందోళన వద్దన్నది. అనగా అతిగా జాగ్రత్త పడటం. ఎమౌవు తుందో నన్నే ఆందోళన. విపరీత మైన ఆందోళన. మనం అతిగా ఆందోళనకు చింతాకు గురికాకుడదని అపోస్తాలుడు భోదిస్తున్నాడు. ఊరకే ఆలోచిస్తూ కూర్చో కూడదు.

మన కేదురౌ తున్న సమస్యల గురించి పదేపదే, ఆలోచిస్తూ చింతపడుతూ ఉండిపోకూడదు. దీనిని గుర్చుయు చింతించకుండనే వాక్యాన్నికి అర్ధం అదే.

ఐతే మనం జీవితంలో సమస్యల్ని తేలికగా తీసుకోవాలని, ఇంగిత జ్ఞానాన్ని ఉపయోగించ కూడదని ఈ వచనం భోదిస్తున్నదని ఈ వచనం భోదిస్తున్నదని నేను ఇక్కడ చెప్పడం లేదు బైబిలు ప్రజల్లో సోమరితనాన్ని ప్రోత్సహించాదు.

అపోస్తలుడు పౌలు దేస్సలోనీకయులకు వ్రాసిన మాట మీకు గుర్తున్న దనుకుంటాను" పనిచేయనోల్లని వాడు భోజనము చేయకూడదు " 2 దేస్సలోనీక 3 : 10 ) క్రైస్తవులు పని చెయ్యాలి వారు ప్రణాళిక తోటి ఇంగిత జ్ఞానాన్ని ఉపయోగించి, భావిషత్తుకు ఏం చెయ్యాలనేది తీర్మానించుకోవాలి . ఈ విధంగా చేసిన తరవాత, దాని ఫలితాన్ని గురించి ఎక్కువ చింతించకూడదు .

రెండవదిగా, సమస్య ఎక్కడన్నదో ఈ వచనం తెలుపు తున్నది. సమస్త జ్ఞానానికి మించిన దేవుని సమాధానం యేసు క్రీస్తు వలన మీ హృదయాలకు, తలంపులకు కావాలి యుండును" ఒక సంగతి గమనించండి మన హృదయం మన మనసులు అందోళనను, చింతను ఉత్పత్తి చేస్తున్నాయని బైబిల్ భోదిస్తున్నది. ఈ సంగతిని, బైబిల్ ఈ లోకంలోని మనుగడకు జీవిత అనుభవాలకు అన్వయించి నిర్ద్వంద్వంగా భోదిస్తున్నది.

ఇపుడు, ఇంగ్లండ్ లోని ఒక ప్రఖ్యాత డాక్టర్ అభిప్రయాలను  మీతో పంచుకుంటాను. అతడు రాజకుటుంబానికి కూడా అపుడప్పుడు వైద్యం చేస్తుంటాడు. గత యాభై సంవస్తరాలలో జీవించిన ప్రఖ్యాత బైబిల్ భాధకులలో ఒక్కనిగా దేవుడు ఈ డాక్టర్లును హెచ్చించడం ఆసక్తి కరం అతడి పేరు  Dr. Martyn Lloyd-Jones. అతడు ఆత్మీయ క్రుంగుదల డానికి కారణాలు మందులనే " పుస్తకాన్ని రాశాడు. ఈ సుప్రసిద్ధ డాక్టర్ ఒక ప్రశ్నను అడిగాడు మీరు ప్రశాంతంగా నిద్రపోతున్నప్పుడు, తటాలున ఉలికి పటుతో లేచి కుర్చుని మిమ్మల్ని నిద్ర లేపిన అభయంకరమైన ఆలోచనలు, ఈ విపరీత భయం మీ పైన దాడి చేసి, మనస్సును అశాంతి లోకి నెట్టాయి . అది గుర్తున్నదా? మీరెంతగా ప్రయత్నించినా ఆ ఆలోచనలలోంచి, భయం లోంచి బైట పడ లేక పోయారు. ఆ ఆలోచనలను మానుకుని, మరల ప్రశాంతంగా నిద్రపోడానికి మీరెంత డబ్బునైనా వెచ్చించడానికి సిద్ధపడ్డారు. ఐతే, ఎంత ప్రయత్నించినా భయాన్ని పారద్రోలి మరల నిద్రపోడానికి మనసు సహకరించలేదు.

మీ హృదయంలో నుండి ఈ ఆలోచనలు, భయాలు ప్రవహిస్తాయని ఫిలిప్పీ 4 వ అధ్యాయం చెబుతున్నది. దేవుని సమాధానం మీ హృదయాలకు, మీ తలంపులకు కావాలి యుండును. ఈ వచనంలో ఉపయోగించబడిన హృదయమనే పదం, మీ భావాలను ఉత్పత్తి స్థానమేకాక, మీ వ్యక్తిత్వంలోని ప్రధాన స్థానాన్ని కూడా సూచిస్తున్నది. మీ తల్లిగాని తండ్రిగాని జబ్బుపడినా లేక మీ బిడ్డకు స్కూల్లో దెబ్బతగిలినా

స్పందించే భాగమిది. మీ హృదయం, ఆ వ్యక్తిపైన మీకున్న ప్రేమ ఆందోళనను కలిగిస్తున్నది. ఎవరో అపరిచితునికి దెబ్బతగిలిందని తెలిస్తే మీ బిడ్డకు దెబ్బతగిలినప్పుడిలా మీరు ఆందోళన పడరు మీ భావాల ఉత్పత్తి స్థానమైన హృదయాన్ని గురించి ఇక్కడ లేఖనం చెబుతున్నది. ఇదే ఆందోళన కలిగిస్తున్నది.

తర్వాత, మనసును ఆలోచనలని అనువదించారు. మనసు ఆలోచనల్ని పుట్టిస్తుంది. అది ఊహలను పుట్టిస్తుంది. మనకేదో ప్రమాదం జరిగితే ఎలా అని మనసు ఆలోచిస్తుంటుంది. ప్రస్తుతానికి మనకెలాంటి సమస్యా లేదని మనసుకు నచ్చచెబుతాం. ఐతే, రేపు మా అమ్మకు జ్వరమే మరింత ఎక్కువైపోతే, నా ఉద్యోగం ఊడితే? ఈ విధంగా మనసు గంటల తరబడి ఆలోచిస్తుంటుంది. ఎంతో భయాందోళనలలో పది లేని పోనివన్నీ ఊహించుకుంటుంటావు. మనసు నీ హృదయంలో భయాన్ని ఆందోళనను పెంచి కృంగదీస్తుంటుంది. ఒక విధంగా నీ మనసు, హుర్దయాలు నిన్ను నియంత్రిస్తున్నాయని నీపైన అధికారం చేస్తున్నాయని చెప్పవచ్చు. ఇలాంటి ఆలోచనల్ని మనం లోనికి రానివ్వకూడదని ఈ భాగంలో లేఖ్నం బోధిస్తున్నది.

ఐతే నువ్వు "ఇది అసాధ్యం, న హుర్దయంలోంచి మనసులోంచి పుట్టే ఆలోచనల్ని అణచడం ఎలా సాధ్యమౌతుంది? ఈ భయాందోళనలను అశాంతిని వేదనను తప్పించుకోడానికి నేనేం చెయ్యాలని" నీవు ఇప్పుడు ప్రశ్నిస్తున్నావు.

ఏం చెయ్యాలని అపొస్తలుడైన పౌలు మనకు చెప్పలేదని గమనించండి. ఇంగిత జ్ఞానం మనకు మామూలుగా చెబుతున్నట్లుగానే చెయ్యాలి. "చింతపడవద్దు, మనసును అదుపుచేసుకో" అని ఇంగిత జ్ఞానం మనకు చెబుతుంటుంది. ఐతే, పౌలు ఈ మాట చెప్పలేదు. ఎందుకంటే ఇంతగా ఆందోళనలో ఉన్న వ్యక్తికి చింతించవద్దని చెప్పడం నిష్ప్రయోజనమని అతడికి తెలుసు. తాగుబోతుకు మద్యం తాగవద్దని చెప్పినట్లుగా ఉంటుంది. తాగుబోతు మద్యానికి భానిసైపోయినందున అతడు మద్యాన్ని సేవించకుండా ఉండలేడు.

ఆ కష్టం కలగక పోవచ్చునని బైబిలు చెప్పడం లేదు. అది కలుగక పోవచ్చునని నీకు తెలుసు. అంతకంటే ఘోరం జరగోచ్చునని కూడా తెలుసు. అలాంటి పెద్ద విపత్తు ఏర్పడితే ఏం చెయ్యాలని అనవసరంగా ఆలోచించడమే మన సమస్య. దీన్ని గురించి చింతిస్తుంటే అలా జరిగితే ఏంచెయ్యాలి? ఏం చెయ్యాలో అపొస్తలుడైన పౌలు చెప్పాడు. దేనిని గూర్చి చింతించకుడి గాని, అన్నిటిలోను ప్రార్ధనా విజ్ఞాపణలతోను కృతజ్ఞతాపూర్వకముగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి". (ఫిలిప్పీ 4:6). స్వశక్తితో మనకు మనము చేసుకోలేని సహాయాన్ని దేవుడు తప్పక చేస్తాడు.

దీన్ని లోతుగా పరిశీలిద్దాం. మొదట, మీ విన్నపాల్ని దేవునికి తెలియజేయమనే వాక్యం వెంటనే మీరంటారు, "జాన్, కష్టాల్లో పడి పలుమార్లు విన్నవించాను. పలుమార్లు ప్రార్ధించాను గాని, ఈ వాక్యంలో

చెప్పబడునటువంటి సమాధానం దొరకలేదు. నన్ను ప్రార్థించమంటే ప్రయోజనం లేదు". సరే, మీరు ఈ మాట చెబితే, అపొస్తలుడు పౌలు కాలంలో జీవించిన కొందరు క్రైస్తవులు కూడా, ఇదేరకం అభిప్రాయాల్ని అతనికి చెప్పి ఉంటారని గ్రహించండి. ఎందుకంటే, మనం ఏవిధంగా ప్రార్థించి విన్నపాలను తెలియజేయాలని అతడు జాగ్రత్తగా వివరించాడు.

ప్రార్ధించమంటూ, ప్రార్థనకు, విన్నపాలకు కృతజ్ఞతా స్తుతులకు మధ్యనున్న భేదాన్ని చెబుతున్నాడు. సరే, మనం ప్రార్థించాలని చెప్పడంలో అపొస్తలుడు పౌలు ఉద్దేశమేమిటి? అది మామూలు పదం, దేవుని ఆరాధించడం, పూజించడం, ప్రార్థించేటప్పుడు, దేవుని ఘనపరుస్తూ ఆరాధనతోటి ప్రారంభించాలి. నీవు విపరీతమైన సమస్యలలో మునిగి ఉన్నట్లయితే, నిరంతరం దిగులు పడుతూ, కృంగిపోయిన స్థితిలో ఉన్నప్పుడు, ప్రార్థించమని ఎవరైనా చెబితే, వెంటనే నీ విన్నపాలను సమర్పించకు వెంటనే విన్న వించకూడదని పౌలు చెప్పాడు. మీ మానవులను సమర్పించడానికి ముందు, దేవుని ఎదుట విజ్ఞాపనలు చేయడానికి ముందు మీరు ప్రార్థించాలి. ప్రభువును ఆరాధించి , ఘనపరచాలి ఈ మాటలో దేవుని సన్నిధిలోకి వచ్చి ఆయనను ముఖాముఖిగా చూడటమనే భావం ఇమిడి ఉన్నది. ప్రస్తుతానికి మీ సమస్యలను గురించి మరిచిపోండి వెంటనే మీ సమస్యలతోటి ప్రార్థనను ప్రారంభించకండి మీరు ఎవరి ముందు నిల్చుని ఉన్నారనే వాస్తవం తోటి ప్రార్థించండి- లోకరక్షకుని ముందు. ఆయన ఇచ్చిన వాగ్దానాలను జ్ఞాపకం చేసుకోండి. నీవు దేవుని బిడ్డవు, క్రీస్తు సిలువపై చేసిన త్యాగాన్ని బట్టి నీవు పూర్తిగా క్షమాపణ పొందావు. క్రీస్తు సన్నిధిలో ఉన్నావు. ఆయనతో కలిసి ఉంటాడు. ఐతే ప్రార్థనకు ప్రారంభం. క్రీస్తుకు స్తుతుల నర్పించుకో.

ప్రార్థన, ఆరాధనల తర్వాత మనము విజ్ఞాపనలను సమర్పించాలి. దేవునికి విజ్ఞాపన చెయ్యడేమనగా విన్నవించడం. మనస్ఫూర్తిగా, ప్రార్థనలో దేవుని వెతికి, జీవితంలో మనకున్న అవసరాలను దేవుని ఎదుట చెప్పుకోవడం ఐతే మనం ఈ పనిని చేస్తుండగా మరో పనిని చెయ్యమని పౌలు చెబుతున్నాడు. "దీన్ని గూర్చి చింతించకుడి. ప్రతివిషయములో ప్రార్థన విజ్ఞాపనల్తో, విన్నపాల్ని దేవునికి తెలపండి" (ఫిలిప్పీ 4:6)

కృతజ్ఞతా స్తుతులంటే ఏమిటి? ప్రార్థన చేయడంలో కృతజ్ఞతా స్తుతుల నర్పించడం చాలా ముఖ్య సమస్యలలో ఆందోళనల్లో ఉన్న పలువురు క్రైస్తవులు జీవన్మరణ సమస్యల నెదుర్కుంటూ మనశ్శాంతి లేకుండా ఉన్నవారు, ఈ అంశంలోనే దారితప్పుతున్నారు. మనము కృతజ్ఞతా పూర్వకంగా ప్రార్థన చెయ్యాలి. అనగా దేవునిపైన మనసుల్లో ఏదైనా కోపమున్నట్లయితే, దేవుని సమాధానం మన హృదయాల్లోకి మనసుల్లోకి వస్తుందని ఆశించకూడదు. మోకాళ్లపై ప్రార్థిస్తూ దేవుడు నీకు వ్యతిరేకి అని తెలిస్తే, ప్రార్థన ఆపేసి లేచి వెళ్లిపోవడం మంచిది. కృతజ్ఞతా పూర్వకంగా మనం దేవుని వద్దకు వెళ్ళాలి దేవుని మంచితనాన్ని గురించిన వచనాల్ని చదువుతున్నప్పుడు మనసులో ఎలాంటి సందేహాలుండకూడదు. నిజమే, మనకు కష్టాలు,

సమస్యలు ఉన్నాయి. పాపలు చేసాం. ఐతే దేవుని నెలా స్తుతించాలని మోకాళ్లపై దేవుని స్తుతించలేవా? "నా పాపాల కోసం నీకుమారుణ్ణి సిలువకు పంపినందుకు వందనాలు" అనలేవా?

ఔను. నీవు తీవ్ర సమస్యలలో ఉన్నావు. నాకు తెలుసు. ఐతే దేవుడిప్పటికే నీ కోసం కొన్ని పనులు చేశాడు . ఆయన మన సొంత కుమారుణ్ణి నీ కోసం ఈ లోకానికి పంపించి, నీ పాపాలకు పూర్తి పరిహారం చెల్లించాడు. యేసు తానే తన శరీరమందు మన పాపాలను మ్రానుమీద మోసికొనెను. మొదటి పేతురు 2:24. నిన్ను నీతి మంతునిగా తీర్చందుకు క్రీస్తు మరల లేచాడు దేవుని న్యాయస్థానంలో నీవు నీ గతి, ప్రస్తుత, భవిష్యత్ కాలాల పాపాలనుండి విడుదల పొందానని చట్టపూర్వకంగా ప్రకటించబడటానికి కావాల్సినదంతా దేవుడు చేశాడు. నీవు మరణించి పరలోకం వెళ్లేందుకు వీలు కలుగజేశాడు నీవు ఆయనకు సొంతం ... తర్వాత, దేవుని వద్దనుండి గతంలో నీవు అందుకున్న అనేక దీవెనలను తలంచుకో- నీకు ఉద్యోగమిచ్చాడు, నీకొక భార్యను, భర్తను ఇచ్చాడు. నీకు ప్రేమనిండిన కుటుంబానిచ్చాడు. ఇప్పటి వరకు నీకు ఆరోగ్యాన్ని శక్తిని ఇచ్చాడు. దేవునికి కృతజ్ఞతా స్తుతులనర్పించేందుకు కారణాలేమిటి? వాటిని తలంచి దేవుని స్తుతించు.

ఆయన మన తండ్రి అని, మనల్ని అతిగా ప్రేమించి మన తల వెంట్రుకలను కూడా లెక్కించి ఉన్నానని ఆయన చెప్పిన సంగతి గుర్తుచేసుకోండి. మనపైన ఆసక్తి తర్వాత, మనమీ పని చేసిన తర్వాత, విన్నపాల్ని దేవునికి చెల్లించాలని వ్రాయబడింది. కనుక, మనం ప్రార్థించి ఆయన్ను ఆరాధించాలి. ఆయన సన్నిధిలో ఉన్నామని గ్రహించి స్తుతులను అర్పించాలి. ఆయన మనల్ని ప్రేమిస్తున్నాడని గ్రహించి విశ్వాసంతో ఆయన వద్దకు రావాలి. ఔను మనం దేవుని ఎదుట ప్రార్థించి విజ్ఞాపన చేయాలి. అంతేకాక ఆయన గతంలో మనకోసం చేసిన దానిని భవిష్యత్తులో చేయబోయేదాని గురించి స్తుతించాలి. దృఢమైన విశ్వాసంతో యేసు క్రీస్తు ప్రభువును ఆరాధించి పూజించాలి. తర్వాత మన విన్నపాలను దేవునికి తెలపాలి.

అపొస్తలుడైన పౌలు, మనల్ని గురించి ఏ మాత్రం ఆలోచించకుండా, కష్టాలలో సమస్యలలో ఉన్నప్పుడు మనం ప్రభువును ఈ విధంగా ప్రార్థించాలని చెప్పడంలేదు. లేదు. స్తుతులకు పాత్రుడైన ప్రభువును మొదట ఆరాధించాలని మనం తెలుసుకోవాలి. మొదట ఆరాధించి ఆ తర్వాత విన్నపాలను తెలియ జేయాలి.

మనం ఏయే పనులు చేయకూడదో ఇప్పటి వరకు చూసాం. ఏయే పనులను చెయ్యాలనేది కూడా చూసాం. తర్వాత, వాక్యానుసారం చేసేవారికి బైబిలు ఒక చక్కని వాగ్దానాన్నిస్తున్నది.

వాక్యాన్ని గమనించండి. "మీ విన్నపములను దేవునికి తెలియజేయండి. సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానము, యేసుక్రీస్తులో మీ హృదయములకు తలంపులకు కావలియుండును". (ఫిలిప్పీ 4:6-7). ఇక్కడ అపొస్తలుడైన పౌలు మనకు యేమని బోధిస్తున్నాడు? మొదటిది, దేవుని సమాధానం వలన మన కష్టాలు సమస్యలన్నీ మనకు అనుకూలంగా మారతాయని ఈ వాక్యం చెప్పడం లేదు. దేవుడు చేయొచ్చు,

చేయకపోవచ్చు. నీ వివాహ జీవిత సమస్యలు నీ నిరుద్యోగం, నీ శరీరంలో ఉన్న కేన్సరు, ఒక్క సారిగా మయమైపోతాయని ఈ వాక్యం వాగ్ధానం చేయడం లేదు. లేదు, బైబిలు యెక్కడ ఏమంటున్నదంటే, మీ జీవిత పరిస్థితులు ఎలాగున్నా, మీరు ఎన్ని సమస్యల మధ్య ఉన్నా దేవుని సమాధానం మీకు కలుగుతుందని ఈ వాక్యం చెబుతున్నది.

దీన్ని మరోవిధంగా చెప్పాలంటే, జరగబోతున్నదాని, మీరు తలుస్తున్న విపత్తు జరుగుతుందని వాక్యం చెప్పడం లేదు. ఎలాంటి కష్టం వచ్చినా, దేవుడు మీ హృదయాన్ని మనస్సును శాంతి సమాధానాలతో నింపి ఉంచుతాడని ఈ వాక్యం చెబుతున్నది. దేవుడిచ్చే ఈ అలౌకిక సమాధానం నీ మనసుకు నెమ్మదినిచ్చి దేవుడే నియంత్రిస్తున్నాడని తలుపుతుంది. క్రైస్తవులకు పాభించిన విజయం ఇదే. ఎలాంటి కష్టాల నెదుర్కొన్నా జీవిత పరిస్థితులతో సంబంధంలేకుండా దేవుని సమాధానాన్ని అనుభవించగలుగుతాము.

ఇలాంటి అనుభవం ఇప్పటి వరకు నీకు కలగకపోతే లేఖనాల ప్రకారం నీ విన్నపాలను సమర్పించుకో వచ్చే వారం, క్రైస్తవుల జీవితాల్లో దేవుని క్రమశిక్షణను గురించి లేఖనం ఏంచెబుతున్నదో పరిశీలిద్దాం. ఇది చాలా ముఖ్యాంశం. మీరు తప్పకుండా వినాలి.

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org